# 50

# విజయోత్సవ ప్రవేశము

## (21:1-11)

ఈ అధ్యాయంతో మత్తయి, "క్రీస్తు శ్రమల వారము" అని సాంప్రదాయకంగా పిలువబడుచున్న అంశమును, ఆయన సిలువవేయబడుటతో ముగిసిన క్రీస్తు జీవితములో సంపూర్ణముగా చివరి వారములో జరిగిన సంఘటనల వివరములను వర్ణించుటకు మొదలుపెట్టుచున్నాడు.[1] ఈ వారమునకు పెట్టబడిన ఈ పేరు "శ్రమ" అని అర్థమిచ్చు లాటిన్ పదము *passio* నుండి ఉత్పన్నమయ్యింది. ఈ పదము తరచుగా హతసాక్షులు అనుభవించిన శ్రమలను సూచించుటకు ప్రయోగించబడినది. క్రొత్త నిబంధన లాటిన్ భాషలోనికి భాషాంతిరీకరణము చేయబడినప్పుడు, యేసు అనుభవించిన శ్రమలను మరియు శ్రమలతో పాటుగా సంభవించిన సంఘటనలను సూచించుటకు *passio* అను పదము ఉపయోగింపబడినది.[2] క్రీస్తు జీవితములోని ఈ వారము యొక్క ప్రాధాన్యతను, సువార్తల రచయితలు ఈ వివరముల కొరకు అంకితంచేసిన పుటలనుబట్టి మనము అర్థంచేసికొనవచ్చును. సువార్తల పుటలలో 25 నుండి 48 శాతం ఇందు నిమిత్తమే కేటాయింపబడినవి.[3]

ఈ అధ్యాయము యేసు యెరూషలేములో చేసిన పరిచర్యలోని మధ్యంతరమునకు గురుతుగా నిలుచుచున్నది. విజయోత్సవ ప్రవేశముతో మొదలై (21:1-11), మెస్సీయాగా యేసు కలిగియుండిన అధికారమును ప్రముఖంగా ప్రకటించుచున్నది. ఆయన దేవాలయమును శుద్ధీకరించాడు (21:12, 13) మరియు గ్రుడ్డివారిని మరియు కుంటివారిని స్వస్థపర్చాడు (21:14-17). యూదులపై దేవుడు చేయుచుండిన తీర్పును సూచించుటకు, ఆయన ఫలములనియ్యని అంజూరపు చెట్టు ఎండిపోవునట్లు చేసాడు (21:18-22). యూదా నాయకులు, ఏదో ఒక విధంగా యేసును నిందింపజూచుచుండినవారు, ఆయనకు ఆ అధికారము ఎచ్చట నుండి వచ్చినదో యని ఆయనను ప్రశ్నించారు (21:23-27). అందుకు ప్రతిస్పందనగా, ఆయన వారికి విరోధముగా రెండు ఉపమానములు చెప్పాడు: ఇద్దరు కుమారులు మరియు ద్రాక్ష తోట గూర్చిన ఉపమానము (21:28-32) మరియు ఇంటియజమానుని మరియు ద్రాక్ష తోట గూర్చిన ఉపమానము (21:33-46).

వారములోని మొదటి రోజున, ఆదివారమున, మహిమగల రాజు యెరూషలేములోనికి ప్రవేశించాడు. ఆయన, వినయముతో, గాడిదపైనెక్కి పట్టణమును సమీపించాడు. ఆయన పస్కా పండుగకు ఆరు దినములు ముందే, నీసాన్ మాసములోని ఎనిమిదవ దినాన, బేతనియకు చేరుకొని (యోహాను 12:1), మరుసటి దినాన యెరుషలేము పట్టణము లోనికి ప్రవేశించాడు. ఈ సమయములో, 20 లక్షలకు పైబడిన జనులు యెరూషలేము మరియు దాని పరిసర ప్రాంతములకు చేరుకొనియుందురు.[4]

ఆయన మెస్సీయాయై యున్నాడను గుర్తింపు గూర్చి ఎవరును నోరు విప్పకూడదని

అంతకు మునుపు సెలవిచ్చిన యేసు (12:16; 16:20; 17:9), యిక మీదట గుర్తింపబడకుండా రహస్యముగా ఉండవలసిన అవసరం లేదు. అందరి దృష్టి ఆయన వైపే ఆకర్షింపబడునట్లు ఆయన చేయదలచిన బహిరంగ ప్రదర్శన గూర్చి యేసు ప్రణాళిక వేసుకొన్నది మరియు ప్రోత్సాహకమిచ్చినది ఇదే తొలి సారి మరియు ఇదొక్కమారే. ఆయన ఆశించినట్లుగా యెరూషలేములో ప్రవేశించునట్లు యేసు చేసిన ఏర్పాటు సంబంధిత ప్రవచనమును నెరవేర్చి, యూదా నాయకులు ఆయనకు విరోధకరమైన ప్రణాళికలను చేపట్టునట్లు వారిని బలవంతము చేసింది.

విజయోత్సవ ప్రవేశము గూర్చిన కథ, సత్యము మరియు తృణీకారముతో మిళితమై యున్నది. యేసు తొల్దొలుత యెరూషలేములోనికి దావీదు కుమారుడుగా, ఇశ్రాయేలు మెస్సీయాగా ఆహ్వానింపబడినప్పటికిని, ఆయనను ప్రజలు అటుతరువాత మెస్సీయగా తృణీకరించారు. వారు తమ విరోధులైనవారిని కూలగొట్టు ఒక సైనిక సంబంధమైన విజేత కొరకు కనిపెట్టుకొని యుండిరి. అయితే యేసు, వారాశించిన విషయాలకు సరిపడలేదు గనుక, వారు ఆయన పక్షము వహించుటకు వెనుకంజవేసారు. ఆయన వారిని రోమ ప్రభుత్వము నుండి రక్షింపవలెనని బిగ్గరగా మొరపెట్టుకొనుచుండిరి, కాని అటుతరువాత వారు, యూదా మత నాయకులతో కలిసి, రోమనులు ఆయనను సిలువవేయునట్లు ప్రోత్సాహించారు. పొగడ్తలు మరియు తృణీకారములతో, విజయోత్సవ ప్రవేశము "యేసు శ్రమలకు ఒక భూమికగా" ప్రయోజనపడుచున్నది.[5]

### సిద్ధపాటు (21:1–7)

**[1]తరువాత, యెరూషలేమునకు సమీపించి ఒలీవచెట్ల కొండదగ్గర ఉన్న బేత్పగేకు వచ్చినప్పుడు యేసు తన శిష్యులలో ఇద్దరిని చూచి [2]మీ యెదుట నున్న గ్రామమునకు వెళ్లుడి; వెళ్లగానే కట్టబడియున్న యొక గాడిదయు దానితో నున్న యొక గాడిదపిల్లయు మీకు కనబడును. వాటిని విప్పి నా యొద్దకు తోలుకొని రండి; [3]ఎవడైనను మీతో ఏమైనను అనిన యెడల–అవి ప్రభువునకు కావలసియున్నవని చెప్పవలెను, వెంటనే అతడు వాటిని తోలి పెట్టునని చెప్పి వారిని పంపెను. [4]ప్రవక్తవలన చెప్పబడినది నెరవేరునట్లు ఇది జరిగెను, అదేమనగా**

**[5]–ఇదిగో నీ రాజు సాత్వికుడై, గాడిదను**
**భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి**
**నీ యొద్దకు వచ్చుచున్నాడని**
**సీయోను కుమారితో చెప్పుడి**

**అనునది. శిష్యులు వెళ్లి యేసు తమకాజ్ఞాపించిన ప్రకారము చేసి [6–7]ఆ గాడిదను దాని పిల్లను తోలుకొని వచ్చి వాటిమీద తమ బట్టలు వేయగా ఆయన బట్టల మీద కూర్చుండెను.**

**వచనము 1. యేసు** మరియు ఆయనను వెంబడించుచుండినవారు యెరికో పట్టణమును విడిచిపెట్టి (20:29) బేతనియకు వచ్చి ఆ నాటి రాత్రి అక్కడ (అచ్చోట) గడిపారు (యోహాను 12:1). "అంజూరపు పండ్ల ఇల్లు" అని అర్థమిచ్చు బేతనియ, లాజరు మరియు తన ఇద్దరు సోదరీమణులు, మరియు మరియ మార్త (యోహాను 11:1, 12:1)

యొక్క స్వస్థలమై యుండెను (యోహాను 11:18).

మరునాడు, యేసు మరియు ఆయనతో కూడ ఉండినవారందరు **యెరూషలేమునకు** బయల్దేరారు. మత్తయి సువార్తలో ఇంత వరకు, పరిశుద్ధ పట్టణము కొన్ని పర్యాయములు మాత్రమే పేర్కొనబడినది. తూర్పు దేశపు జ్ఞానులు వారిని శిశువైన యేసు నొద్దకు నడిపించు సమాచారము నిమిత్తము అచ్చటికి వెళ్లియుండిరి (2:1). యెరూషలేము నుండి వచ్చినవారు బాప్తిస్మమిచ్చు యోహానును దర్శించుటకు అరణ్యము లోనికి (3:5), అటుతరువాత యేసును చూచుటకు గలిలయకు వెళ్లారు (4:25). యూదా నాయకులు యేసును అప్రతిష్ఠపాలు జేయుటకు యెరూషలేము నుండి ప్రయాణమై వెళ్లారు (15:1, 2). ఏదిఏమైనా, యేసు ఈ పట్టణమును ఇంతకు మునుపు ఎప్పుడైన సందర్శించినట్లు మత్తయి సూచించుట లేదు. (యేసు యెరూషలేమును సందర్శించిన వివరముల కొరకు ఒకరు యోహాను వ్రాసిన సువార్తను సంప్రదించవలెను.) అట్లయినప్పటికిని, యేసు తన శ్రమల గూర్చి తన శిష్యులకు ముందుగానే తెలియజెప్పుచుండిన సందర్భములలో ఆయన యెరూషలేము పేరును పేర్కొన్నాడు (16:21; 20:17, 18). యేసు ఈ పరిశుద్ధ పట్టణమునకు వచ్చుట తన సొంత ప్రవచనముల నెరవేర్పై యుండినది.

బేతనియను విడిచి వెళ్లిన తరువాత, యేసు మరియు ఆయనతో కూడ ఉండిన అనుచరులు, "పండని [యింకా పిందెలుగా నున్న] అంజూరపు పండ్ల ఇల్లు" అని అర్థమిచ్చు **బేత్పగేకు** వచ్చారు. బేత్పగే సరిగ్గా ఎచ్చోట ఉన్నదో తెలియదు, కానీ బేతనియకును యెరూషలేమునకును మధ్య ఉండియుండును.

సముద్ర మట్టమునకు (దాని అత్యున్నతమైన ఎత్తులో) 2,600 అడుగుల ఎత్తులోను, కొన్ని శిఖరములు యెరూషలేమునకు తూర్పున దేవాలయ పర్వతమునకు 250 అడుగుల ఎత్తులోను ఉండిన పర్వత శిఖరములకు **ఒలీవ చెట్ల కొండ** అను పేరు పెట్టబడినది. ఈ కొండ మీదికి ఎక్కినవారు అచ్చటి నుండి, రాచఠీవి గల ఈ పట్టణము యొక్క క్షణిక దర్శనముతో ఆనందానుభూతిని అనుభవించవచ్చును (లూకా 19:41). ఈ కొండ ఉత్తరము నుండి దక్షిణమునకు సుమారు రెండు మైళ్ల పొడవున్నది, కరెమ్, ఆరోహణము, ప్రవక్త కొండ, మరియు చట్ట ఉల్లంఘన నేరం అను పేర్లుగల నాలుగు ఎత్తైన శిఖరములున్నవి. రెండవ మరియు మూడవ శిఖరములు, రెండింటికి మధ్య నుండిన పల్లముతో మాత్రమే వేరుచేయబడినవి, తరుచుగా కలుపబడి "అసలైన ఒలీవల చెట్ల కొండ" అని పిలువబడుచున్నది.[6] (యెరూషలేము మరియు బేతనియకు మధ్య నున్న మార్గము) ఈ రెండు శిఖరముల మధ్య మెలికలు తిరిగినట్లుండును.

**వచనము 2**. యేసు మరియు ఆయనతో కూడ నుండిన వారందరును బేత్పగే గ్రామమును సమీపించినప్పుడు, **మీ యెదుట నున్న గ్రామమునకు వెళ్లుడి** అని వారికి చెప్పి, యేసు తన శిష్యులలో ఇద్దరిని ఒక కార్యభారము నిమిత్తము పంపించాడు. ఈ ఆజ్ఞ "మీకు ముందున్న గ్రామము లోనికి వెళ్లుడి" అని కూడ అనువదింపబడవచ్చును (NRSV; JNT). వారి కనుచూపు మేరలో బేత్పగే గ్రామముండినదో లేక మరొక గ్రామమేదైనా ఉండినదో ఖచ్చితంగా తెలియదు.

అప్పుడు యేసు, **వెళ్లగానే కట్టబడియున్న యొక గాడిదయు దానితో నున్న యొక గాడిదపిల్లయు మీకు కనబడును; వాటిని విప్పి నా యొద్దకు తోలుకొని రండి** అని తన

శిష్యులతో చెప్పాడు. మార్కు మరియు లూకా గాడిద పిల్ల గూర్చి మాత్రమే పేర్కొనుచున్నారు (మార్కు 11:2; లూకా 19:30). యేసు యెరూషలేము పట్టణము లోనికి గాడిద పిల్ల నెక్కి ప్రవేశించాడు గనుకనే నిస్సందేహముగా ఈ ఇరువురు సువార్త రచయితలు గాడిదను పేర్కొనలేదు. ఈ ఇరువురు రచయితలు కూడ ఆ గాడిద పిల్ల మీద ఎవడును ఎప్పుడును ఎక్కలేదని చెప్పుచున్నారు (మార్కు 11:2; లూకా 19:30). గాడిద పిల్లతో కూడ దాని తల్లి ఉండుట వలన ఆ పిల్లగాడిద దాని ముందు వెనకాల అల్లరి మూక కూడుకొని యుండినను అది ప్రశాంతముగా ఉండినది.

**వచనము 3.** వారు ఆ గాడిద పిల్లను ఎందుకు విప్పుచుండిరని తన శిష్యులను **ఎవడైనను** ప్రశ్నించినట్లయితే ఏమని సమాధానం చెప్పాలో కూడ యేసు వారికి తెలియజెప్పాడు. ఎంతైనా, ఒక పరదేశి ఒక గ్రామము లోనికి ప్రవేశించుట మాత్రమేగాక సొంతదారుని అడుగకుండానే ఎవరిదో మరొకరి గాడిదను విప్పి తోలుకొని వెళ్లుట, అది అసాధారణమైన విషయమై యుండును.[7] **అవి ప్రభువునకు కావలసి యున్నవని చెప్పవలెను** అని యేసు తన శిష్యులకు ముందుగానే చెప్పాడు. గాడిద మరియు గాడిద పిల్ల యొక్క సొంతదారుడు (లూకా 19:33) ఎందుకంత సులభంగా అనుమతించునో యను వివరము మనకు తెలియజెప్పబడలేదు. బహుశా వారు యేసును ఎరిగి యుండవచ్చును లేక, "ప్రభువునకు" అని ప్రస్తావింపబడినది గనుక వారు యేసు అనుచరులై యుండవచ్చును. యేసు ఈ తల్లిని పిల్లను ఉపయోగించుకొనవలెనను తన కోరిక మేరకు ఈ ఏర్పాటు ముందుగానే చేయబడియుండును. యేసు తన శిష్యులకు చెప్పిన మాటలు – "అవి ప్రభువునకు కావలసియున్నవి" – "ముందుగానే ఏర్పాటుచేయబడిన సంకేతపూర్వక పలుకులై యుండునని" లియోన్ మోర్రిస్ భావించుచున్నాడు.[8]

**వచనము 4.** భావ ప్రకటన గాక భావ సూచనయే ప్రధానమైన పద్ధతి యను స్పష్టమైన విషయము యేసు యెరూషలేములో ప్రవేశించుచుండిన సంఘటనను చుట్టిముట్టియుండునవి. యూదులు, సామాన్యముగా గాడిదను రాచరికముతో జోడించారు. వారి రాజులు మరియు విజేతలు గాడిదలపై లేదా కంచరగాడిదలపై స్వారి చేసారు (మార్కు 11:2; లూకా 19:30). గుఱ్ఱముపైగాక, అందుకు వ్యతిరేకముగా గాడిదపై ఎక్కి వచ్చుట, ఒక రాజు సమాధానముగా వచ్చుచున్నాడనుటకు కూడ అదొక సూచనయై యుండినది (చూడు న్యాయాధిపతులు 5:10; 1 రాజులు 1:33). ఆయన యెరూషలేములో ఆ విధముగా ప్రవేశించుట ద్వారా ఆయన రాజ్యము యొక్క ఆధ్యాత్మిక స్వభావమును ప్రస్తుతమున్న ప్రజలు, మరియు భావితరాల మనస్సులో ముద్రించవలెననునది ఒక విదితమైన హేతువని విశదమగుచున్నది. యేసు నిజముగానే "సమాధాన కర్త యగు అధిపతి" గా అరుదెంచాడు (యెషయా 9:6).

రాజైన యేసు, గాడిద పిల్ల నెక్కి, యెరూషలేము లోనికి సంపూర్ణ సాత్వికముగా ప్రవేశించినప్పుడు, పాత నిబంధన ప్రవచనమును ఆయన నెరవేర్చాడు. మత్తయి వ్రాసిన సువార్తలో ఈ సత్యము ఒక సామాన్య రూపములో నొక్కి వక్కాణింపబడినది: **ప్రవక్త వలన చెప్పబడినది నెరవేరునట్లు ఇది జరిగెను** (చూడు 1:22; 2:15, 17, 22, 23; 4:12–16; 8:17; 12:17; 13:35; 26:56; 27:9). ఇచ్చట ఈ "ప్రవక్త" ఎవరో గుర్తింపబడలేదు. ఏది ఏమైనా, ప్రాచీన సాక్షులు కొందరు "జెకర్యా" అని చెప్పుదురు, ఇంకొందరు "యెషయా"

అని చెప్పుదురు.[9]

**వచనము 5.** ఇచ్చట ఇవ్వబడిన ఉల్లేఖనములో యెషయా 62:11 మరియు జెకర్యా 9:9 కలిసియున్నవి:

> **–ఇదిగో నీ రాజు సాత్వికుడై, గాడిదను**
> **భారవాహక పశువుపిల్లయైన చిన్న గాడిదను ఎక్కి**
> **నీ యొద్దకు వచ్చుచున్నాడని**
> **సీయోను కుమారితో చెప్పుడి**

ఒకే విధమైన ఇతివృత్తము గల రెండు ప్రవచనములను తీసుకొని వాటిని కలుపుట యూదులలో ఒక సామాన్య వాడుకయై యుండినది.[10] "సీయోను కుమారితో చెప్పుడి" అను మాటలు యెషయా 62:11లో కలవు. "సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి!" అని మొదలగుచున్న ఇదే విధమైన మాటలు జెకర్యా 9:9లో అగుపించును. రాజునకు సంబంధించిన ఉల్లేఖనములోని మిగిలిన భాగము తరువాతి ప్రవచనములో నుండి తీసుకొనబడినది.

"సీయోను కుమారీ" అను అభివ్యక్తము యెరూషలేమును సూచించుటకు పాత నిబంధనలో తరుచుగా ప్రయోగింపబడినది (కీర్తనలు 9:13; యెషయా 37:22; యిర్మీయా 4:31; విలాపవాక్యములు 1:6). ఇది యెరూషలేము నివాసులను సహితము సూచించును. ఆదిలో, సీయోను, దావీదు చేత పట్టుకొనబడి "దావీదు పట్టణము"గా పేరుగాంచిన యెబూసీయుల కోటను సూచించినది (2 సమూయేలు 5:6, 7). దావీదు మహారాజు యొక్క రాజభవనము ఉండినది ఇచ్చటే (2 సమూయేలు 5:11). రాజైన దావీదు నిబంధన మందసమును యెరూషలేమునకు తీసుకొని వచ్చినప్పుడు దానిని ఉంచిన స్థలము కూడ ఇదే (2 సమూయేలు 6:12). అటుతరువాత, రాజైన సొలొమోను దావీదు పట్టణమునకు ఉత్తరమున దేవాలయమును నిర్మించిన తదనంతరము నిబంధన మందసము అచ్చోటికి తీసుకొనిపోబడినది (1 రాజులు 8:1). అప్పుడు "సీయోను" అను నామము దేవాలయ పర్వతముతో జోడింపబడినది (కీర్తనలు 74:2). చివరకు ఈ పదము పట్టణమంతటికి వర్తించునట్లు పరిణమించినది (కీర్తనలు 48).

జెకర్యా 9:9లో గల ప్రవచనము ఒక రాజు యెరూషలేమునకు వచ్చునని ముందుగా తెలియజెప్పింది. ఆయన "సున్నితమైనవాడు" (*praus*) లేక "సాత్వికుడు" (5:5; 11:29పై గల వ్యాఖ్యానములను చూడు). యేసు యెరూషలేము లోనికి శాంతియుతముగా ప్రవేశించుటకును, యుద్ధ రథము, యుద్ధపు రౌతు, యుద్ధపు విల్లు చేత బూని ప్రవేశించుటకును ఎంతో గొప్ప తారతమ్యమున్నది (జెకర్యా 9:10). ఈ మాటలు మత్తయి వ్రాసిన సువార్తలో లేనప్పటికిని, ఈ ప్రవచనము యేసును "నీతిపరుడును, రక్షణ గలవాడును" అని వర్ణించుచున్నది.

**వచనము 6.** యేసు మహిమపరచబడనంత వరకు (యోహాను 12:16) ఈ సంఘటనల ప్రాముఖ్యతను వారు అర్థంచేసికొననప్పటికిని, పంపబడిన ఆ ఇద్దరు **శిష్యులు వెళ్లి యేసు తమకాజ్ఞాపించిన ప్రకారము చేసారు**. "అచ్చట నిలిచియున్న వారిలో కొందరు" (మార్కు 11:4, 5), దాని "యజమానులు" అని లూకా 19:33లో గుర్తింపబడినవారు,

మొదట వారినడ్డగించారు. అందుకు శిష్యులు యేసు తమకు చెప్పినట్లుగానే "అవి ప్రభువునకు కావలసి యున్నవని" (21:3) వారితో చెప్పినప్పుడు, వారు వెంటనే అనుమతించారు (మార్కు 11:6; లూకా 19:34).

**వచనము 7.** శిష్యులు **గాడిదను దాని పిల్లను** యేసు యొద్దకు **తోలుకొని వచ్చారు.** ఒక తల్లిగాడిదను దాని పిల్ల నుండి వేరుచేయుట, అది యూదుల వాడుక కాదు.[11] గుర్రపుజీను వారి యొద్ద లేనందువలన, శిష్యులు **వాటి మీద తమ బట్టలు వేసారు.** గ్రీకు పదము *himation*, బహు వచనములో ఉన్నప్పుడు, మొత్తం మీద "బట్టలు" అని అర్థమిచ్చును. ఏది ఏమైనా, ఈ పదము తరుచుగా ఒక "పైవస్త్రమును" సూచించును. స్పష్టముగా, శిష్యులు గాడిద తల్లిని మరియు పిల్లను వారి పైవస్త్రములతో కప్పారు.

దీని తరువాత, **యేసు ఆ బట్టల మీద కూర్చుండెను.** యేసు "వాటి" మీద కూర్చుండెనని గ్రీకు గ్రంథ పాఠము అక్షరాల చెప్పుచున్నది. అలాగైతే, యేసు ఆ తల్లిని మరియు పిల్లను కలిపి కట్టేసాడని అర్థమిచ్చునట్లు దీనిని అనువదించవలెనా? కొందరు ఇలాగే అనుకొంటారు. యేసు "ఒక గాడిదను, మరియు ఒక గాడిద పిల్లను ఎక్కెనని" చెప్పుటకు మత్తయి జెకర్యా 9:9ని అనువదించాడని వారు భావిస్తారు. ఈ విధముగా, యేసు పాత నిబంధన ప్రవచనమును సంపూర్తిగా నెరవేర్చాడని చూపించుటకు మత్తయి ప్రయత్నించుచుండెనని చెప్పబడుచున్నది. ఏది ఏమైనా, ఇటువంటి అనువాదము అనవసరము, ప్రయోగింపబడు భాష యేసు రెండు జంతువులపైన ఎక్కి వెళ్లాడను విషయమును తప్పనిసరైనదానిగా చేయదు. ఆయన చిన్న గాడిద పిల్లపై కూర్చుండి యుండగా, దాని తల్లి ప్రక్కలోనే ఉంటుంది.[12] ప్రకృతిపరంగాను, ప్రయోగాత్మకంగాను చూచినట్లయితే యేసు చిన్న గాడిద పిల్లపై కూర్చుండెనని చెప్పుకొనవచ్చును.

## ఆహ్వానము (21:8-11)

**8జనసమూహములోను అనేకులు తమ బట్టలు దారిపొడుగున పరచిరి; కొందరు చెట్లకొమ్మలు నరికి దారిపొడుగున పరచిరి. 9జనసమూహములలో ఆయనకు ముందు వెళ్లుచుండినవారును వెనుక వచ్చుచుండినవారును**

**-దావీదు కుమారునికి జయము**
**ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక**
**సర్వోన్నతమైన స్థలములలో జయము**

**అని కేకలు వేయుచుండిరి. 10ఆయన యెరూషలేములోనికి వచ్చినప్పుడు పట్టణమంతయు-ఈయన ఎవరో అని కలవరపడెను. 11జనసమూహము-ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసు అని చెప్పిరి.**

**వచనము 8.** యేసు వెంట వెళ్లుచుండిన జనసమూహములు ఆయనను బేతనియ నుండి వెంబడించుచుండినవారై యుందురు లేదా ఆయన కొరకు ఒలీవల చెట్ల కొండపై వేచియుండినవారై యుందురు. ఇతరులు ఆయనను కలుసుకొనుటకు యెరూషలేములో నుండి వచ్చినవారై యున్నారు, ఇంకా కొందరు పస్కా పండుగ నిమిత్తము పట్టణములోనికి ప్రవేశించిన యాత్రికులై యుందురు. ఇంకా కొందరు గలిలయ నుండి వచ్చియుందురు.

గుంపుగా గుమికూడి యుండిన **జనసమూహములు** గుండా చిన్న గాడిద పిల్లపై కూర్చుండి యేసు వెళ్లుచుండగా, ఆయనను ఆరాధించుచుండినవారు **వారి బట్టలను దారిపొడుగున పరిచిరి.** 7వ వచనములో వ్రాయబడి యున్నట్లుగా, "బట్టలు" అను పదము వారి 'పైవస్త్రములను" సూచించుచున్నది (NIV; NRSV), అనగా, వారి వెలుపటి వస్త్రములు అని అర్థము. ఒకడు తన పైవస్త్రమును తీసి ఒక ఏకాధిపతి యెదుట పరచుట అతని అధికారము గౌరవింపబడుచున్నదనియు, "నన్ను నేను మీ హస్తగతం చేసికొనుచున్నానని చెప్పుచున్నట్లు" ప్రదర్శింపబడుచుండిన ప్రాచీన విధానమై యుండినది (2 రాజులు 9:13).

**కొందరు చెట్ల కొమ్మలు నరికి దారిపొడుగున పరిచిరి**. "కొందరు తాము పొలములలో నరికిన కొమ్మలను పరిచిరి." అని మార్కు 11:8 చెప్పుచుండగా, "ఖర్జూరపు మట్టలు పట్టుకొనిరి" అని యోహాను 12:13 నిర్దిష్టముగా పేర్కొనుచున్నది. ఖర్జూరపు చెట్టు ఎంతో కాలంగా పవిత్రమైన సంఘటనలతో సంబంధము కలిగియున్నది. పర్ణశాలల పండుగ సమయంలో ఖర్జూరపు మట్టలు ఉపయోగింపబడవలెనని ధర్మశాస్త్రము ఆజ్ఞాపించుచున్నది (చూడు లేవీయకాండము 23:40, 42; నెహెమ్యా 8:15). రాజైన సొలొమోను చేత నిర్మింపబడిన మందిరములోను (1 రాజులు 6:29, 32, 35), నూతన దేవాలయము గూర్చి ప్రవక్తయైన యెహెజ్కేలు చూచిన దర్శనములోను (యెహెజ్కేలు 40:16–37; 41:18–20, 25, 26) ఖర్జూరపు చెట్ల ప్రతికృతులు దర్శనమిచ్చినవి. ప్రాచీన సమాజమందిరములను ఖర్జూర చెట్లు అందంగా అలంకరించుచుండనవి, వీటిలో బహు జాగ్రత్తగా నిర్వహింపబడుచుండిన కపెర్నహూములోని సమాజమందిరము కూడ కలదు. పరలోక దర్శనములో, తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడియుండిన ఒక గొప్ప సమూహమును యోహాను చూసాడు (ప్రకటన 7:9).

ఖర్జూరపు చెట్టు జాతీయుతకు ఒక చిహ్నముగా కూడ ప్రయోజనకరమై యుండినది. ఖర్జూరపు కొమ్మలు మరియు ఆకుల రూపములు పాత మరియు క్రొత్త నిబంధనల మధ్యకాలములోను, క్రొత్త నిబంధన యుగములోను యూదుల నాణెములపై ముద్రింపబడినవి. మక్కాబీయుల కాలములో, యూదులు తమ శత్రువుల నోడించిన పిదప జరుపుకొనిన ఉత్సవములలో ఖర్జూరపు కొమ్మలు ఉపయోగింపబడినవి.[13] యేసు దృక్పథమునకును జనసమూహముల దృక్పథమునకును మధ్య గల తేడా ఇచ్చట ప్రస్ఫుటముగా ప్రదర్శింపబడుచున్నది. చిన్న గాడిద పిల్లనెక్కి యెరూషలేము లోనికి ప్రవేశించుట ద్వారా, విప్లవ సంబంధమైన ఎటువంటి ఆకాంక్షలైనను ఆయనకు లేవని యేసు తన భావాన్ని పరోక్షంగా తెలియజేయుచుండెను; అయితే జనసమూహములు ఖర్జూరపు మట్టలు పట్టుకొని ఆయనను ఎదుర్కొనబోయి వాటిని ఊపుచుండిన విధానము, మక్కాబీయుల విజయ సంకేతములకు సూచిత విషయమై యుండినది, వారు ఆయనను యింకా ఒక విప్లవకారుడైన మెస్సీయాగానే పరిగణించుచుండిరని ధ్వనించుచుండినది.[14]

**వచనము 9. జనసమూహములు** యేసును చుట్టుముట్టారు, గనుక అదొక రాచరిక ఊరేగింపయ్యింది; కొందరు ఆయనకు **ముందు వెళ్లారు**, యింకొందరు ఆయన **వెనుక వెళ్లారు**. ఈ సమయంలో, వారు కీర్తనలు 118లో వ్రాయబడిన మాటలు **కేకలు వేయుచుండిరి**. ఈ కీర్తన పస్కా పండుగ సందర్భంలో పాడుకొనబడిన హల్లేల్ కీర్తనలలో

ఒకటి (113–118) దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడుదల గావించిన సందర్భమును వేడుకగా చేసికొనుచుండినప్పుడు పస్కా పండుగ రోజున పాడిరి. ఈ కీర్తన విశిష్టముగా మెస్సీయా సంబధిత కీర్తనయై యున్నది గనుక క్రొత్త నిబంధనలో తరుచుగా ఉల్లేఖింపబడు కీర్తనలో, మరి ముఖ్యంగా దాని "మూలకు తలరాయి యాయెను" అను ప్రతిరూపమునకు సంబంధిచిన కీర్తనయై యున్నది (21:42; మార్కు 12:10, 11; లూకా 20:17; అపొస్తలుల కార్యములు 4:11; 1 పేతురు 2:7).

**హోసన్నా** అను మాట హెబ్రీ భాషలోని ఒక వ్యక్తీకరణమైయుండి, గ్రీకు భాషలోనికి లిప్యంతరీకరణము గావింపబడిన పదమై యున్నది. దీనికి, "ఇప్పుడే రక్షించుము" లేక "రక్షించుము మేము ప్రార్థించుచున్నాము" అక్షరార్థములై యున్నవి. ఇది స్తుతులను వ్యక్తము చేయు స్తోత్రగీత పదముగా మారింది. ఈ సందర్భములో, ఇది కీర్తనలు 118:25లో నుండి తీసికొనబడినది: "యెహోవా, దయచేసి నన్ను రక్షించుము; దయచేసి అభివృద్ధి కలిగించుము!" జనసమూహముల స్తోత్రగీతము **దావీదు కుమారుని** గూర్చి పాడుచుండినదై యుండినది. ఇది, సర్వసామాన్యముగా ప్రయోగింపబడిన మెస్సీయా బిరుదు, యేసును వారు ఎదురుచూచిచుచుండిన విమోచకునిగా గుర్తించినది (1:1పై గల వ్యాఖ్యానము చూడు).

జనసమూహములు కీర్తనలు 118:26లో గల మాటలను కూడ పలికారు: **యెహోవా పేరట వచ్చువాడు ఆశీర్వాదమొందునుగాక.** యూదుల సాంప్రదాయములో, పస్కా పండుగ జరుపుకొనబడుచుండిన రోజుల్లో పట్టణమునకు వచ్చుండిన యాత్రికులను లోనికి ఆహ్వానించుట ఈ కేక వేయబడినది. ఏది ఏమైనా, ఈ సందర్భములో, అది వారు ఎదురుచూచుచుండిన రాజును, ఆయన రాజ్యమునకు ప్రారంభోత్సవము చేయనైయుండిన వారిని గౌరవించింది (యోహాను 12:13).[15] యేసు స్థాపింపనై యుండిన రాజ్యమును గూర్చి జనసమూహముల మనస్సుల్లో ఉండిన తప్పుడు అవగాహన, "హోసన్నా!" అని ఇప్పుడు "సిలువవేయుము" అని కొద్ది రోజుల తరువాత (27:22) వారు వేయుచుండిన కేకల ద్వారా విదితముగా బయటపడింది. ఈ మార్పు ఎందుకు వచ్చింది? ఎందుకనగా, ఆయనే మెస్సీయా యని అదివరకు వారికుండిన అవగాహన ఇప్పుడు మారిపోయింది.

**వచనము 10.** తండోపతండలుగా ఆయనను చుట్టిముట్టి యుండి కేకలు వేయుచుండిన జనసమూహములతో యేసు **యెరూషలేములోనికి ప్రవేశించినప్పుడు. పట్టణము** లోపల ఉండినవారు ఈయన ఎవరో యని **కలవరపడిరి.**[16] "కలవరపడిరి" అని అర్థమిచ్చు గ్రీకు పదము *seiō* దాని నుండి "seismic" అను ఆంగ్ల పదము ఉత్పన్నమైన మాటయై యున్నది. ఈ పదము మత్తయి వ్రాసిన సువార్తలో యింకా రెండు పర్యాయములు వాడబడినది: యేసు పిలవబడినప్పుడు భూమి "వణికెను" (27:51) మరియు సమాధి యొద్ద దూతలు భయము చేత కావలివారు "వణకిరి" (28:4). 10వ వచనములో, *seiō* అను పదము "కలవరపడిరి" (KJV). "కల్లోలములో ఉండిరి" (NRSV), "ఉత్తేజముతో నిండిపోయిరి" (NCV) మరియు "గందరగోళములో పడిపోయిరి" (TEV) అని కూడ అనువదింపబడినది.

పట్టణము లోపల ఉండిన ప్రజలు **ఈయన ఎవరు?** అని ప్రశ్నించుచుండిరి. యేసు తన అత్యధిక శాతం సమయమును గలిలయలో గడిపినప్పటికిని, యెరూషలేము పట్టణమునకు ఆయన క్రొత్త మనిషేమీ కాదు, ఆయన తన పరిచర్య కాలములోని అనేక సందర్భములలో యెరూషలేమును సందర్శించాడని యోహాను వ్రాసిన సువార్త

తెలియజెప్పుచున్నది (2:13; 5:1; 7:10, 14; 10:22, 23; 18:20). సందేహమునకు ప్రకటించుచుండిన ప్రశ్న యెరూషలేము పట్టణము లోపల నివసించుచుండి, యేసు ఇంతటి ఆర్భాటముతో వారి పట్టణమునకు అరుదెంచుటను చూచిన, లేదా జనసమూహముల రద్దీనిబట్టి చూడలేకపోయిన యూదులలో నుండి వచ్చియుండును. ఈ ప్రశ్న పస్కా పండుగ జరుపుకొనుటకు యెరూషలేమునకు రోమా ప్రభుత్వము చేత పరిపాలింపబడుచుండిన నలుమూలల నుండి వచ్చుచుండిరి (అపొస్తలుల కార్యములు 2:5, 9–11) గనుక, అచ్చటికి చేరుకొన్న యాత్రికులలో కొందరు యేసు పేరు ఎన్నడైనను వినియుండకపోకవచ్చును.

**వచనము 11.** అందుకు **జనసమూహములు, ఈయన గలిలయలోని నజరేతువాడగు ప్రవక్తయైన యేసు** అని ప్రత్యుత్తరమిచ్చుచుండిరి. ఈ మాటలు చెప్పుచుండినవారు గలిలయ వాసులై యుండి పస్కా పండుగ కొరకు యెరుషలేమునకు వచ్చిన వారై యుండిరి. వారిలో కొందరు యేసుతోను ఆయన శిష్యులతోను కలిసి వచ్చారు. ఆయన చెప్పుచుండిన ఉపదేశములను విని, ఆయన చేయుచుండిన అద్భుతకార్యములను చూచిన వీరు, అది కూడ వారి ప్రాంతములో అధికంగా చేయబడినందుకు అతిశయించుచు, ఆయన గలిలయలోని ప్రవక్తయని సంతోషంతో కేకలు వేయుచు స్వాగతం పలుకుచుండిరి.

యేసు ప్రవక్తయై యున్నాడను ఇతివృత్తిము మత్తయి 13:57 మరియు 16:14లో కూడ కనిపించును. నిజముగా, ఆయన ఒక ప్రవక్తయై యుండెను (మార్కు 6:15; లూకా 7:16; 13:33; యోహాను 4:44). ఆయన జరుగనై యుండిన సంగతులను ముందుగానే తెలియజెప్పుట మాత్రమే కాదు, కానీ దేవుని సందేశమును సహితము మానవాళికి అందించాడు. ఈ సందర్భములో, జనసమూహములు యేసును “[మోషేవలె] ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే” అని గుర్తించి యుండవచ్చును (యోహాను 6:14; చూడు ద్వితీయోపదేశకాండము 18:15, 18; యోహాను 7:40; అపొస్తలుల కార్యములు 3:22; 7:37).

యేసు “నజరేతువాడు” అని కూడ జనసమూహములు ఒప్పుకొనుచుండెను (2:23పై గల వ్యాఖ్యానము చూడు). క్రొత్త నిబంధన రోజుల్లో, ఒకడు సామాన్యంగా తన పేరు మరియు స్వస్థలమునుబట్టి పిలవబడుచుండెను. “నజరేతువాడైన యేసు” లేక “నజరేయుడైన యేసు” అను హోదాలు క్రొత్త నిబంధనలో తరుచుగా అగుపించును (26:71; మార్కు 1:24; 10:47; 16:6; లూకా 4:34; 18:37; 24:19; యోహాను 1:45; 18:5, 7; అపొస్తలుల కార్యములు 2:22; 3:6; 4:10; 6:14; 10:38; 22:8; 26:9). యేసు “గలిలయలోని నజరేతువాడు” (21:11) మాత్రమే కాదు, కానీ యూదయ లోని బేత్లెహేము నుండి కూడ వచ్చినవాడై యున్నాడని (2:1) మత్తయి సువార్తను చదువువారు తెలిసికొందురు.[17]

యేసు విజయోత్సవముతో యెరూషలేములో ప్రవేశించిన తరువాత, ఆయన యూదా మత నాయకులను సూటిగా ఎదుర్కొన్నాడు. తరువాతి కొద్ది రోజుల వరకు, ఆయన చేసిన అద్భుతకార్యములు మరియు చెప్పిన ఉపదేశములు ఆయనను వెంబడించుచుండినవారిని ఆశ్చర్యములో ముంచెత్తడమేగాక, సంఘటనలు ఆయనను సిలువకు సమీపస్థుని చేయుచుండిన కొలది ఆయన శత్రువుల మనస్సులో కోపం రేపినది.

### ✧✧✧✧✧ పాఠములు ✧✧✧✧✧

**విజయోత్సవ ప్రవేశము (21:1-11)**

యేసు యెరూషలేము లోనికి విజయోత్సవముతో ప్రవేశించిన సంఘటన ఆయనను గూర్చిన అనేక ప్రాముఖ్యమైన పాఠములను సోదాహరణంగా చిత్రీకరించుచున్నది.

1. *ఆయన సర్వజ్ఞత్వము* (21:1-3). యేసు, గాడిదను మరియు గాడిద పిల్లను ఎరువుతెచ్చుకొనుట ముందుగానే ఏర్పాటుచేయబడి యుండవచ్చును, అట్లయినను ఆయన ఆ జంతువుల గూర్చి సహజరీతిగా ఎరిగియుండుట కూడ సాధ్యమే. అలాగైతే, ఆశ్చర్యజనకమైన ఆయన ఎరుకకు సంబంధించిన ఆనేక ఉదంతములతో ఈ కథ కూడ చేరిపోవుచు, ఆయన దైవత్వమునకు ఆమోద ముద్ర వేయుచున్నది.

2. *యేసు చేత ప్రవచనము నెరవేర్చబడుట* (21:4, 5). యేసు గాడిద నెక్కి యెరూషలేము లోనికి ప్రవేశించినప్పుడు, ఆయన లేఖనములను నెరవేర్చుచుండెను (జెకర్యా 9:9). పాత నిబంధన దాని నెరవేర్పులను క్రీస్తులో కనుగొనుచున్నదని మత్తయి పదే పదే నొక్కి వక్కాణించుచున్నాడు.

3. *యేసు ప్రదర్శించిన వినయము* (21:6, 7). యేసు యెరూషలేము లోనికి ఒక తెల్లని గుఱ్ఱముపై స్వారీ చేస్తూ, కుడి చేతితో ఖడ్గమును ధరించి, ప్రవేశించలేదు - ఆయన ఆ విధంగా ప్రవేశించగలవాడై యుండెను (ప్రకటన 19:11-16). కానీ ఆయన వినయపూర్వకముగా ఒక గాడిదపిల్లనెక్కి ప్రవేశించాడు. ఒక సేనాధిపతియైన మెస్సీయాకు బదులుగా, ఆయన శ్రమనొందు సేవకుడుగా అరుదెంచాడు (యెషయా 53).

4. *యేసు యోగ్యత* (21:8-11). యేసు ఎక్కిన గాడిద వాటిపై నడుచునట్లు జనసమూహములోని కొందరు వారి పైవస్త్రములను తీసి ఆయన యోగ్యత ముందర దారిపొడుగున పరిచారు. దీని సారాంశమేమనగా, వారు యేసునకు ఒక రాజుకిచ్చే ఎర్ర తివాచీ ఆహ్వానము పలుకుచుండిరి. వారు ప్రభువు పేరట యేసును ఆశీర్వదించుచు, "దావీదు కుమారునికి జయము" అని కేకలు వేయుచుండిరి. యేసు సమస్త స్తుతిసోత్రములకును ఘనతకును నిజముగా అర్హుడై యున్నాడు (ప్రకటన 5:9-14).

5. *యేసు యెడల ప్రజలు ప్రదర్శించిన చపలచిత్తము.* జనసమూహములోని అనేకులు ఆయనను పొగడినను, కొద్ది రోజుల తరువాత వారు ఆయనకు విరోధులయ్యారు. యూదా మత నాయకుల చేత రెచ్చగొట్టబడినవారై, వారు "సిలువ వేయుము," "సిలువ వేయుము" అంటూ కేకలు వేయుట ద్వారా పిలాతు యేసును సిలువవేయుటకు అప్పగించునట్లు చేసారు (27:22, 23).

యేసు విజయోత్సవముతో యెరూషలేము లోనికి ప్రవేశించుట, కొద్ది వారముల తరువాత ఆయన పట్టాభిషేకమునకు ఒక ముందు యుండినది. ఆయన మరణించి, పాతిపెట్టబడి, పునరుత్థానుడైన పిదప, యేసు తన శిష్యులకు నలభై రోజుల కాలవ్యవధిలో అగుపించాడు (అపొస్తలుల కార్యములు 1:3). ఆ తరువాత ఆయన పరలోకమునకు ఆరోహణుడయ్యాడు (అపొస్తలుల కార్యములు 1:9-11), గనుక తండ్రి కుడి చేతి వైపున కూర్చుండునట్లు హెచ్చింపబడినాడు. అచ్చట ఆయన ప్రభువుగాను క్రీస్తుగాను తన రాజ్యమును పరిపాలించుచున్నాడు (అపొస్తలుల కార్యములు 2:33-36). ఇప్పుడు

ఆయన ఈ విశాల విశ్వమందంతటను గల విశ్వసనీయమైన క్రైస్తవుల చేత ఘనంగా గౌరవింపబడుచున్నాడు.

డేవిడ్ స్టూవర్ట్

## మట్టల ఆదివారము (21:1–11)

మట్టల ఆదివారము, అనేకుల చేత పునఃరుత్థాన పండుగ జరుపుకొనబడు ఆదివారమునకు ముందటి వారము, మత్తయి 21, మార్కు 11, లూకా 19 మరియు యోహాను 12వ అధ్యాయంలో నివేదింపబడి యున్న సంఘటననుబట్టి దాని పేరు సంపాదించుకొన్నది. ఈ రోజు లేఖనములలో ఇలా పేరుపెట్టబడి పిలువబడలేదు, కానీ క్రీస్తు జీవితమునకు సంబంధించిన అనేక మానవ సాంప్రదాయములలో ఒకటై యున్నది. మనము మట్టల ఆదివారమును జరుపుకొనవలసిన అగత్యము లేకపోయినప్పటికిని, ఆరోజు సూచించుచున్న సంఘటనను జ్ఞాపకముంచుకొనుట సహేతుకమైన సంగతై యున్నది.

---

సూచనలు

[1]యేసు విజయోత్సవముతో యెరూషలేము లోనికి ప్రవేశించిన తేదీని అంతకు ముందటి కాలవ్యవధికి (పర్ణశాలల పండుగ లేక ప్రతిష్ఠిత పండుగ) కేటాయించుటకు కొందరు విద్వాంసులు ప్రయత్నించుచుండగా, యోహాను వ్రాసిన సువార్త ఈ సంఘటనను క్రీస్తు శ్రమల వారము రోజుల లోపలనే స్పష్టముగా ఉంచుచున్నది (యోహాను 12:1, 12). [2]Michael J. Wilkins, "Matthew," in *Zondervan Illustrated Bible Backgrounds Commentary*, vol. 1, *Matthew, Mark, Luke*, ed. Clinton E. Arnold (Grand Rapids, Mich.: Zondervan, 2002), 126. కొన్ని ఆంగ్ల భాషాంతరీకరణములలో (KJV; ASV; RSV; NJB) యేసు యొక్క శ్రమలు మరియు మరణము గూర్చిన ప్రస్తావనతో అపొస్తలుల కార్యముల 1:3లో "ఆయన శ్రమనొందిన తరువాత" అని గ్రంథస్థం చేయబడి యున్నది. [3]Ibid. [4]జోసీఫస్, కొంచెము అతిశయోక్తిగా చెప్పినప్పటికిని, దాదాపు నలభై సంవత్సరముల తరువాత, యెరూషలేము నాశనము చేయబడిన రోజులు సమీపించు వరకు (క్రీ.శ. 70). పస్కా పండుగలో 2,700,200 మంది పాల్గోన్నారని అండనా వేసాడు. సగటున ప్రతి పది మంది యాత్రికులు కలిసి ఒక గొఱ్ఱె పిల్లను వధించియుందురని భావిస్తూ, ఈ అంచనాకు ఆయన పస్కా పండుగ సందర్భములో వధింపబడిన గొఱ్ఱె పిల్లల సంఖ్యను ఆధారంగా తీసుకన్నాడు. (Josephus *Wars* 6.9.3.) మరొక సందర్భములో, క్రీ.శ. 65లో, పస్కా పండుగకు సుమారు ముప్పై లక్షల మంది వచ్చుయుందురని ఆయన అంచనా వేసాడు. (Josephus *Wars* 2.14.3.) [5]Donald A. Hagner, *Matthew 14-28*, Word Biblical Commentary, vol. 33B (Dallas: Word Books, 1995), 591. [6]William Hendriksen, *New Testament Commentary: Exposition of the Gospel According to Matthew* (Grand Rapids, Mich.: Baker Book House, 1973), 762-63. [7]Leon Morris, *The Gospel according to Matthew*, Pillar Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1992), 519. [8]Ibid. [9]Bruce M. Metzger, *A Textual Commentary on the Greek New Testament*, 2d ed. (Stuttgart: German Bible Society, 1994), 44. [10]మార్కు 1:2, 3 మరొక ఉదాహరణమై ఉన్నది, ఇది "మార్గము సిద్ధపరుచుడి" అను సామాన్యమైన పద జాలము ఆధారంగా మలాకీ 3:1 మరియు యెషయా 40:3తో కలియుచున్నది.

[11]Mishnah *Baba Bathra* 5.3. [12]Hagner, 595. [13]1 Maccabees 13:51; 2 Maccabees 10:7. [14]Craig S. Keener, *A Commentary on the Gospel of Matthew* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1999), 494. [15]Hagner, 596. "వచ్చుచున్నవాడు" అను పదజాలము ఒక మెస్సీయా బిరుదుగా ప్రయోజనపడింది (3:11; 11:3పై గల వ్యాఖ్యానము చూడు). [16]మత్తయి సువార్త ఆరంభములో, తూర్పు దేశపు జ్ఞానులు యూదులకు రాజుగా పుట్టిన వానిని వెదకుచు వచ్చిన సందర్భములో యెరూషలేము పట్టణమంతయు "కలవరపడినది" (2:3). ఆ వాక్యభాగములోని (*tarassō*) గ్రీకు క్రియా పదము "రెచ్చగొట్టు" లేక "కలిపి కదిలించు" అని కూడ అర్థమిచ్చుచున్నది. [17]Keener, 493.